అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం: ఎమ్మెల్యే

కేసముద్రం/ఇనుగుర్తి/నెల్లికుదురు/మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్4: అధైర్య పడొద్దు.. అండగా ఉంటామని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ వరద బాధితులకు హామీ ఇచ్చారు. కేసముద్రం మండలం సర్వాపురం, ఇనుగుర్తి, అయ్యగారిపల్లి, చిన్ననాగారంలో దెబ్బతిన్న రోడ్లు, నీట మునిగిన ఇళ్లు, పంట పొలాలు, కల్వర్టును, మహబూబాబాద్‌లోని వార్డులను బుధవారం ఆయన పరిశీలించారు. ఉప్పరపల్లి చెరువు కట్ట మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు, ఇండ్లలోకి నీరు వచ్చిన బాధితులను గుర్తించి రూ.10 వేలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగే శ్వరరావు, కూరెల్లి సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు బైరు అశోక్‌గౌడ్, గంజి రాజేందర్‌రెడ్డి, తుమ్మనపల్లి సతీశ్,చిన్నాల కట్టయ్య, తమ్మడపెల్లి కుమార్, పెద్దగోని వెంకటయ్య, చిలువేరు సమ్మయ్యగౌడ్, గుగులోత్ దస్రూనాయక్, రావుల మురళి, ఓలం రమేశ్, బట్టు శ్రీనివాస్, తరాల వీరేశ్, అరిగె విజేందర్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా నెల్లికుదురు మండలంలోని సీతారాంపురం, మదనతుర్తి శివారు టీక్యాతండా, నర్సింహులగూడెం పార్వతమ్మగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి, ఎదళ్ల యాదవ రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



ఇనుగుర్తి: పాలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్/పెద్దవంగర(తొర్రూరు), సెప్టెంబ ర్4: మహబూబాబాద్ లోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తొర్రూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మోడల్ స్కూల్‌లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయా ప్రిన్సిపాళ్లు డాక్టర్ లక్ష్మణ్‌నాయక్, బీ రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానుకోటలో తెలుగు 2, కామర్స్‌లో 1, పొలిటికల్ సైన్స్‌లో 1, తొర్రూరులో ఆంగ్లం–2, జువాలజీ–1 పోస్టుల ఖాళీలు ఉన్నాయని చెప్పారు. 9వ తేదీ లోపు దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. అలాగే గుంటూరులోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన భౌతికశాస్త్రం బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, పీజీతోపాటు బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు ఒరిజిన ల్ సర్టిఫికెట్లతో ఈ నెల 6న పాఠశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

పార్ట్‌టైం టీచర్లను కొనసాగించాలి

ఇనుగుర్తి, సెప్టెంబర్4: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకు ల పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న పార్ట్‌టైం టీచర్లను కొన సాగించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే భూక్యా మురళీ నా యక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించారని పార్ట్‌టైం ఉపాధ్యాయులు ప్రసాద్, రాధిక, అనసూయ, స్వాతి, పావని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గార్ల, సెప్టెంబర్4: మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన వంగూరి వీరభద్రంకు రూ. 23 వేలు, కోటగిరి సుగుణకు రూ. 43 వేలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ద్వారా మం జూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగమణి, ఎల్లయ్య అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, సహకరించిన పార్టీ నాయకులుకృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొండల్ రావు, బాల, నాగేశ్, మహేశ్, సాయి పాల్గొన్నారు.

వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్4: వర్షాలతో రైతులు జిల్లాలోని రైతులు అధిక వర్షాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పంటల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇసుక మేట పెట్టిన పొలాలను సమాంతం చేసుకోవాలన్నారు. పత్తి పంట నీటి బాగా మునిందని, పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలని సూచించారు.

కేసముద్రం పాఠశాలను పరిశీలించిన డీఈవో

కేసముద్రం, సెప్టెంబర్3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి రాజేశ్వర్ బుధవారం పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీరు గదుల్లోకి రాగా తడిసిన మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించారు. మురికి నీటితో ఉన్న తరగతి గదులను గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు రాజుకు సూచించారు. కూలిపోయిన ప్రహరీని పరిశీలించారు. నూతనంగా ప్రహరీ నిర్మించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు శ్రీరాములు, శ్రీనివాస్, ముదిగిరి సదయ్య తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ రూరల్: పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేస్తున్న ఏవో,

కురవి: పాలాల్లో వేసి ఇసుక మేటలు

కేసముద్రం: వెంకటగిరి సూరారం చెరువు వద్ద పంట పాలాల్లో ఇసుక, కంకర మేటలు

వర్షంతో కోలుకోని నష్టం

- పంట పొలాల్లో ఇసుక మేటలు
- నీట మునిగిన పంటలు
- అన్నదాత ఆగమాగం
- రోడ్లు తెగి పలు చోట్ల నిలిచిన రాకపోకలు
- దెబ్బతిన్న రోడ్లు.. కూలిన ఇళ్లు
- నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు

జిల్లాలో మూడు రోజులుగా కురిసిన భారీ వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునగగా, పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో అన్నదాత ఆగమాగమయ్యాడు. రోడ్లు తెగి పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాల్లో ఇళ్లు కూలాయి. వ్యవసాయ, రెవెన్యూ తదితర అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కేసముద్రం/కురవి, సెప్టెంబర్4: ఇంటికన్నె–కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కింద నుంచి వచ్చిన నీరు మండలంలోని వెంకటగిరి సూరారం చెరువు మత్తడి ద్వారా కంకర, డస్టు, ఇసుక పంట పొలాల్లో మేటలు వేసింది. దీంతోపాటు ఉప్పరపల్లి ఊర చెరువు కట్ట తెగి పొలాల్లోకి ఇసుక కొట్టుకొచ్చింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికందకుండా పోయాయి. ప్రభుత్వమే పంట పొలాల్లో ఉన్న ఇసుక, మట్టి, కంకర మేటలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. కురవి మండలంలోని అయ్య గారిపల్లి గ్రామంలో 365 జాతీయ రహదారి కోతకు గురైంది. వరి పొలంలో ఇసుక మేట వేసింది. కొన్ని పొలాలు నీటితో ఊటపట్టాయి.

పలు చోట్ల చెరువులకు గండ్లు

చిన్నగూడూరు: మండలంలోని సవటకుండ, గుండంరాజు పల్లి, జయ్యారం, విస్సంపల్లి, టీసీ తండాల్లో ఆరు చెరువులకు గండ్లుపడ్డాయి. చిన్నగూడూరు–మరిపెడ, జయ్యారం–కురవికి వెళ్లే రోడ్లు తెగిపోయి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆకేరు, జిన్నలవాగు ప్రవాహంతో పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల వ్యాప్తంగా 785 ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి, పెసర పంటలు ధ్వంసమైనట్లు వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

నేలకొరిగిన వరి పంట

గంగారం: చింతగూడెంలో నేలమట్టమైన మక్కజొన్న

దెబ్బతిన్న పంటలు

నర్సింహులపేట/బయ్యారం/డోర్నకల్/కొత్తగూడ: నర్సింహులపేట మండలంలో చేతికొచ్చిన పెసర మొలకెత్తగా.. పత్తి, వరి, మక్కజొన్న నీళ్లలో నానుతున్నాయి. చెరువుల కింద పొలాలు మేటలు పెట్టడంతో బాగు చేసుకునేందుకు రైతులకు రూ. వేలల్లో ఖర్చవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయ్యారం మండలంలో వరి, మక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉప్పలపాడు, నర్సతండా, వెంకట్రాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో కూలిన ఇండ్లు, పంట నష్టాన్ని తహసీల్దార్ విజయ నేతృత్వంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ అధికారుల బృందం అంచనా వేస్తున్నది. సీరోలు మండలం మోదుగు గడ్డ తండా రైతులకు ఆకేరు వాగు వరద ప్రభావం వల్ల తీవ్ర పంట నష్టం కలిగింది. పంట నష్టం విలువ అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. కొత్తగూడ మండలం కొత్తపల్లి నుంచి పొగుళ్లపల్లి వెళ్లే మార్గంలో నూతన బ్రిడ్జి నిర్మాణం వద్ద సైడ్‌కు వేసిన రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో ఆ దారిని మూసివేశారు. దీంతో పొగుళ్లపల్లి, ఓటాయి, సాధిరెడ్డిపల్లి, గుండం, మొండ్రాయిగూడెం, ఎంచగూడెం వెళ్లాల్సిన వాళ్లు పెగడపల్లి మీదుగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. చెరువు ముందు తండాలో కేలోత్ విజయ, బదావత్ దేశ్య ఇంటి గోడలు కూలగా రెవెన్యూ శాఖ రికార్డ్ అసిస్టెంట్ శ్రీలత పరిశీలించారు.

గాలి వాన బీభత్సం

గంగారం: మండలంలో బుధవారం ఉదయ గాలి వాన బీభత్సం సృష్టించింది. చేతికొచ్చిన మక్కజొన్న పంట నేలమట్టమైంది. కోమట్లగూడెం గ్రామంలో కాసుల సారయ్య చెందిన పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.

తెగిన చెరువుల పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని దాట్ల కొమ్మటికుంట, ఆగపేట హనుమంతిని చెరువు, రేపోణి చేరువు, గున్నెపల్లి రామ సముద్రం చెరువులు తెగిపోగా ఇరిగేషన్ శాఖ ఈఈ సమ్మిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ వినయ్, ఏఈ మౌనిక, క్వాలిటీ కంట్రోల్ శాఖ డీఈ లక్ష్మణ్‌రావు, ఏఈ రామయ్య తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మహేశ్ ఇల్లు వర్షానికి కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పంట పొలాల పరిశీలన

మహబూబాబాద్ రూరల్/పెద్దవంగర/ఇనుగుర్తి/పెద్దవంగర(తొర్రూరు), మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల పేర్లను నమోదు చేశారు. మండలంలో పత్తి పంట 235 ఎకరాలు, మక్కజొన్న 254, మిర్చి 500 ఎకరా లకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏవో తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు సోమయ్య, రవీందర్ రెడ్డి, గోవర్ధన్, యాకయ్య పాల్గొన్నారు. పెద్ద వంగర మండలంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు బుధవారం సర్వే చేపట్టారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలు, కూలిన ఇండ్లను గుర్తించి నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందించనున్నట్లు చెప్పారు. తొర్రూరు మండలంలోని నాంచారి మడూర్, గోపాలగిరి గ్రామాల్లో నష్టపోయిన బొప్పాయి, వరి పంటలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా పత్తి 795 ఎకరాల్లో, వరి 660 ఎకరాల్లో నష్టపోయినట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు వినయ్‌వర్మ, ప్రవళిక ఉన్నారు. ఇనుగుర్తి మండలంలో పంట నష్టపోయిన రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏవో మహేందర్ అన్నారు. బుధవారం ఆయన పంటపొలాలను పరిశీలించి సుమారు 675 ఎకరాల పంట దెబ్బతిన్నట్లు చెప్పారు. పంట నష్టపోయిన రైతులు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: కలెక్టర్

డోర్నకల్, సెప్టెంబర్4: పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం సీరోలు మండలం, దుబ్బతండా, మోదుగు గడ్డ తండా, డోర్నకల్ మండలం ముల్కలపల్లిలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి ఇంటింటికీ తిరిగి దుప్పట్లు పంపిణీ చేశారు. ముల్కలపల్లి–తిరుమలాయపాలెం అప్రోచ్ రోడ్డు, ములకలపల్లి –ఖమ్మం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి నివేదికలు సిద్ధం చేయాలని, గృహాల స్థితిగతులు, తెలుసుకొని నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామాల్లో పక్కాగా శానిటేషన్ నిర్వహించి అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇండ్లలో తడిసిన సర్టిఫికెట్స్, పట్టాదారు పాస్‌బుక్‌లు, ఆధార్, రేషన్ కార్డు, తదితర సర్టిఫికెట్స్ కోల్పోయిన వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ కార్యస్థానం వదిలివెళ్లేందుకు అనుమతి లేదని, సెలవులో ఉన్నవారందరూ విధులకు హాజరై, వరద బాధితులకు సహాయం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, ఏడీ ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తహసీల్దా ర్లు కృష్ణవేణి, శారద, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉల్లపెల్లిని సందర్శించిన కలెక్టర్

మరిపెడ: ఆకేరు ముంపునకు గురైన మండలంలోని ఉల్లపెల్లి గ్రామాన్ని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సందర్శించారు. ఇండ్లలో తడిసిన ధాన్యం, వస్తువులను పరిశీలించి ముంపు తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రతి ఒక్కరికి తక్షణ సహాయం రూ.10వేలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో నర్సింగరావ్, తహసీల్దార్ సైదులు,జిల్లా వ్యవసాయాధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో విజయ ఉన్నారు.

డోర్నకల్: ముల్కలపల్లి ఆకేరు వాగు వరద బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్

మిరప పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్4: అధిక వర్షాల వల్ల మిరప పంటకు నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని జేవీఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం మల్యాల శాస్త్రవేత్త, హెడ్ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరు నిల్వ ఉండటం వల్ల వేరు కాండం కుళ్లే తెగుళ్లు వస్తాయని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా నీటిని తొలగించాలన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే సాళ్ల మధ్యలో గొర్రు కుంటతో కలుపు మొక్కలను తొలగించాలని, మిరప మొక్కలకు పొటాషియం నైట్రేట్, సూక్ష్మ పోషకాలు మిశ్రమం కలిపి రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం..

పెద్దవంగర(తొర్రూరు), సెప్టెంబర్4: రక్తదానం మరొకరికి ప్రాణదానమని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ అన్నారు. బుధవారం తొర్రూరులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వారోత్సవాల్లో భాగంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కే రవిచంద్రన్ ఆదేశాల మేరకు వాసవి క్లబ్స్ తొర్రూరు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ తొర్రూరు అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాము, క్లబ్ సరస్వతి, సిల్వర్ స్టార్ అన్నపూర్ణ, కపుల్స్, వనిత, ఛత్రపతి శివాజీ యూత్ తొర్రూరు అధ్యక్షులు మచ్చ సోమయ్య, మచ్చా సురేశ్, కొమరవెల్లి, దారం గాయత్రి, దాస సాయి తేజ, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి, సెప్టెంబర్4: మండల కేంద్రంలో బుధవారం బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బొడ్లాడ గ్రామానికి చెందిన పొట్ట కర్ల వంశీ, గౌరు సంజయ్ బైక్‌పై దంతాలపల్లికి వచ్చి తిరిగి వెళ్తుండగా వరంగల్ నుంచి ఖమ్మం వెళ్తున్న కారు పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై ఉన్న గుంతను తప్పించపోయి ఢీకొ ట్టింది. దీంతో వంశీ, సంజయ్‌కి తీవ్ర గాయాలు కాగా 108లో తొర్రూరు ఆసుపత్రికి తరలించారు.

పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

దంతాలపల్లి, సెప్టెంబర్4: మండలంలో కురిసిన భారీ వర్షానికి వీధులన్నీ చెత్తా చెదారం, బురదతో నిండి ఉన్నాయని, వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి శుభ్రపరచాలని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో వివేక్‌రామ్ అన్నారు. బుధవారం మండలం లోని కుమ్మరికుంట్ల, దాట్ల గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న పురాతనపు ఇండ్లు, అపరిశుభ్రంగా ఉన్న పాఠశాలలు, వీధులను పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంఈవో రాము, ఎంపీవో అఫ్సర్‌పాషా, ఆర్ఐ నజీముద్దీన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లికుదురు, సెప్టెంబర్ 4: తాగుడుకు బానిసై ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన నెల్లికుదురులో చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేశ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. తెలిపోలు నరేశ్(36) తాగుడుకు బానిసై 3వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

కురవి(సీరోలు), సెప్టెంబర్4: సీరోలు మండలం బీల్యా నాయక్ తండావాసులు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ బుధవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఓ పక్క జ్వరాలతో తండావాసులు బాధపడుతుండగా15 రోజులుగా కార్యదర్శి కార్యాలయానికి రావడంలేదన్నారు. కార్యక్రమంలో దేవేందర్, అమర్‌నాథ్, రమేష్, బోడు, సేట్యా, రవి, శ్రీను, బబ్లు, చంద్ర, జగ్గనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

మరిపెడ సెప్టెంబర్3: మండలంలోని ఉల్లెపల్లి, గిరిపురం, బాలిధర్మారం, సీతారాంతండ,యల్లంపేట గ్రామాల్లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారి రవికుమార్, డాక్టర్ సౌజన్య, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బాధితులకు దుప్పట్లు అందజేస్తున్న రెడ్‌క్రాస్ బాధ్యులు

బాధితులకు దుప్పట్ల పంపిణీ

నెల్లికుదురు/కురవి, సెప్టెంబర్ 4: రావిరాలలోని వరద బాధితులకు రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు పీవీ ప్రసాద్, కోశాధికారి డాక్టర్ నెహ్రూనాయక్, పెద్ది వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి మరియన్న చేతుల మీదుగా బుధవారం నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసరి సాలమ్మ కుటుంబానికి మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి చెందిన సరిత ఇళ్లు నీటమునగగా, తన చిన్ననాటి మిత్రుడు టెన్త్ క్లాస్‌మే ట్ బొమ్మగాని సందీప్ బియ్యం, సరుకులు అందజేశారు. అదేవిధంగా డెస్టినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లెల్ల గ్రామంలో వరద బాధితులకు నిత్యావసరాలను అందజేశారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం బాధితులకు రెండువేల విలువైన కిట్‌ను అందించారు.

వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గంగారం: భారీ వర్షాలతో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు సూచించారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కోమట్లగూడెం పెద్ద చెరువు మత్తడి, కాటినాగారం కోమట్లగూడెం గ్రామాల మధ్య లోవెల్ బిడ్జిపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని డీఎస్పీ పరిశీ లించారు. కార్యక్రమంలో సీఐ బాబురావు, ఎస్సై రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అదృశ్యమైన గర్భిణి మృతి

గూడూరు, సెప్టెంబర్4: అదృశ్యమైన గర్భిణి బుధవారం చెరువులో శవమై తేలింది. భూపతిపేట గ్రామానికి చెందిన బైరి మమత(25) గత సోమవారం రాత్రి ఇంటి నుంచి బయటికి వెళ్లగా తల్లి యాకమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని కొచ్చెరువు చెరువులో శవం కనిపించిందని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై గిరిధర్‌రెడ్డి మృత దేహాన్ని బయటికి తీయించారు. మమత మృతిపై అనుమానాలున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

కలకత్తా తండాలో కూలిన ఇండ్లు

గూడూరు, సెప్టెంబర్4: మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ పరిధి కలకత్తా తండాలో భారీ వర్షాలకు పలు ఇండ్లు కూలిపోయినట్లు తండావాసులు తెలిపారు. కాగా కూలిన ఇండ్లను ఇన్‌చార్జి తహసీల్దార్ కోమల పరిశీలించి అధికారులకు నివేదిక పంపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ చోరీ

కొత్తగూడ, సెప్టెంబర్4: మండలంలోని పొగుళ్లపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్‌ను దొంగలు అపహరించారు. బైరబోయిన మొగిలి, పొలబోయిన వెంకన్న విద్యుత్ లేకపోవడంతో సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్‌వైర్ దొంగిలించారు. రైతులకు రూ. 40వేల ఆస్తి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అదేవిధంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి రాగి వైర్ కోసం ప్రయత్నించినా రాకపోవంతో వదిలేసి పోయారు.

ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన పీవో

గూడూరు, సెప్టెంబర్4: గూడూరులోని ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ ఏటూరు నాగారం పీవో చిత్రామిశ్రా బుధవారం తనిఖీ చేశారు.మండల కేంద్రంలోని బాలికల, బాలుర, దామరవంచ గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాలలో పరిస్థితిని, విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, పాఠశాలల వాతావరణాన్ని పరిశీలించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సీహెచ్‌సీని ఏరియా కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రాములు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని రోగులకు అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల హాజరును పరిశీలించారు.

దామరవంచ పాఠశాలను తనిఖీ చేస్తున్న పీవో

ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

కురవి, సెప్టెంబర్4: వరదల్లో ఇల్లు కూలిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని సీపీఎం నాయకుడు కట్ల కృష్ణయ్య అన్నార